

సమన్వయంతో సత్వర న్యాయం

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సమాజంలో అట్టడుగు వర్గాలకు సత్వర న్యాయం అందించాలంటే ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల మధ్య సమన్వయం అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. స్వచ్ఛంద సంస్థలు, సంబంధిత విభాగాల అధికారులతో మంగళవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నగరంలోని న్యాయ సేవా సదన్‌లో నిర్వహించిన సమావేశంలో మహిళలు, పిల్లలు, వృద్ధులు, అక్రమ రవాణా బాధితులు, ట్రాన్స్‌జెండర్లు, గిరిజనులు, అసంఘటిత కార్మికుల ప్రయోజనాలపై చర్చించారు. ప్రభుత్వ శాఖల అధికారులు తాము అందిస్తున్న పథకాల గురించి వివరించగా, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమాజానికి చేస్తున్న సేవలను తెలియజేశారు.

'అన్నదాత పోరు'కు ఆంక్షలు

- ర్యాలీలను అడ్డుకున్న పోలీసులు
- పలువురు వైసిపి నాయకుల గృహ నిర్బంధం

ప్రజాశక్తి - శ్రీకాకుళం యంత్రాంగం

రైతు సమస్యలపై వైసిపి మంగళవారం తలపెట్టిన అన్నదాత పోరుకు ప్రభుత్వం అడుగడుగునా ఆంక్షలు విధించింది. ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద ర్యాలీలు నిర్వహించి, ఆర్‌డిఒలకు వినతిపత్రాలు అందజేతకు వెళ్తున్న నాయకులను ఎక్కడికక్కడ అడ్డుకుంది. పలువురు నాయకులను ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేసింది. ఈ క్రమంలో పోలీసులు, వైసిపి నాయకుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి. చివరకు కొద్దిమందితో వినతిపత్రాలు అందజేసేందుకు పోలీసులు అనుమతిచ్చారు.



పలాస : మాజీ మంత్రి అప్పలరాజును అడ్డుకున్న పోలీసులు

శ్రీకాకుళంలో... మాజీ మంత్రి, వైసిపి సీనియర్ నాయకులు ధర్మాన ప్రసాదరావు, వైసిపి యువజన విభాగం నాయకులు మెంటాడ స్వరూప్‌తో పాటు పలువురు నాయకులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. వైసిపి నాయకులు ధర్మాన రామ్‌మనోహర్ నాయుడు, వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గొండు రఘురాం కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్లి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మూకళ్ల తాతబాబు, ముంజేటి కృష్ణ, పి.గోపి తదితరులు పాల్గొన్నారు

పలాసలో... ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టడానికి సిద్ధమవుతున్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. దీంతో ఆయన పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. 15 మందికి మాత్రమే అనుమతిస్తామని కాశీబుగ్గ డిఎస్‌పి వి.వెంకట అప్పారావు చెప్పగా, అందుకు అంగీకరించని ఆయన అనుచరులతో కలిసి ఆర్‌డిఒ కార్యాలయానికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. దీంతో పోలీసులు ఆయనతో పాటు కొంతమందిని పోలీస్ వాహనంలో ఎక్కించుకుని ఆర్‌డిఒ కార్యాలయం వద్ద విడిచిపెట్టారు. అక్కడికి చేరుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, పార్టీ పరిశీలకులు కుంభా రవిబాబు, ఎమ్మెల్సీ నర్తు రామారావు, జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయతో పాటు పలువురు నాయకులు ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ జి.జయదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు కృష్ణదాస్ మాట్లాడుతూ రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోగా, పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న వారిని అరెస్టులు చేస్తోందని ధ్వజమెత్తారు. వైసిపి హయాంలో రైతులు రోడ్డెక్కిన పరిస్థితి లేదన్నారు.

కవిటిలో... అన్నదాత పోరు కార్యక్రమానికి హాజరయ్యేందుకు బయలుదేరిన నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మండలంలోని బల్లిపుట్టుగలో జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, కొత్తపుట్టుగలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, శిలగాంలో ఎంపిపి కడియాల పద్మ, వైసిపి మండల అధ్యక్షుడు కడియాల ప్రకాష్, వైసిపి నాయకులు, పలువురు సర్పంచులను హౌస్ అరెస్టు చేశారు. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావుకు పలాస ఆర్‌డిఒకు వినతిపత్రం అందించేందుకు అనుమతించారు.

ఇచ్ఛాపురంలో... మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ భారతీ దివ్య, ఎంపిపి బోర పుష్ప, కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్, వైసిపి పట్టణ, మండల అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, పి.రాజశేఖర రెడ్డి, చాట్ల తిరుపతి, మాజీ ఎంపీపీ కారింగ మోహనరావు తదితరులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. పోలీసుల నిరంకుశ వైఖరికి నిరసనగా వైసిపి నాయకులు నినాదాలు చేశారు. ఉదయం పది గంటల తర్వాత గృహ నిర్బంధం ఎత్తివేయడంతో తహశీల్దార్‌కు వైసిపి నాయకులు వినతిపత్రం అందజేశారు.

రణస్థలంలో... స్థానిక వైసిపి కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయానికి వినతిపత్రం అందజేసేందుకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, వైసిపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.

ఆమదాలవలసలో... మాజీ స్పీకర్, వైసిపి సీనియర్ నాయకులు తమ్మినేని సీతారాం ఇంటి నుంచి బయటకు రాగానే పోలీసులు అడ్డుకొని హౌస్ అరెస్ట్ చేశారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావును ఆయన స్వగ్రామం తమ్మయ్యపేటలో గృహ నిర్బంధం చేశారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం పది మందితో తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లేందుకు చింతాడ రవికుమార్‌కు పోలీసులు అనుమతి ఇవ్వడంతో తహశీల్దార్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామ్, బెవర మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో... పట్టణంలోని వైఎస్సార్ కూడలి వద్ద వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేరాడ తిలక్‌ను డిఎస్‌పి లక్ష్మణరావు సిబ్బందితో అడ్డుకుని, ర్యాలీకి అనుమతి లేదని చెప్పారు. వైసిపి నాయకులు ఆందోళన చేపట్టడంతో పోలీసులు తిలక్‌ని బలవంతంగా తమ వాహనంలో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు తీసుకువెళ్లారు. కొద్దిమందితో వినతిపత్రం ఇచ్చేందుకు అనుమతించడంతో వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, జిల్లా పరిశీలకులు కుంభా రవిబాబు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, టెక్కలి, సంతబొమ్మాళి జెడ్‌పిటిసిలు దువ్వాడ వాణి, పాల వసంతరెడ్డి, ఎంపిపి సరోజనమ్మ తదితరులతో ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తికి వినతిపత్రం అందజేశారు.



కవిటి : జెడ్‌పి చైర్‌పర్సన్ విజయను అడ్డుకుని గృహ నిర్బంధం చేస్తున్న పోలీసులు

నరసన్నపేటలో... స్థానిక వైసిపి కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు వైసిపి నాయకులు, పోలాకి జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య ర్యాలీగా వెళ్లగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. నాయకులు వారిని తోసుకుంటూ తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని వినతిపత్రం అందజేశారు.

వజ్రపుకొత్తూరులో... జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావును గోవిందపురంలోని తన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. వైసిపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు, ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్‌ను పల్లిసారథిలోని తన నివాసంలో గృహ నిర్బంధం చేశారు. పలాస నియోజకవర్గ గ్రీవెన్స్ విభాగం అధ్యక్షులు ఇరోతు హేమంత్‌ను వజ్రపుకొత్తూరులోని తన నివాసంలో, వైసిపి మండల అధ్యక్షులు టి.రాజారావును గునుపల్లిలోని తన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు.

జీడి కార్మికుల సమస్యలపై పోరాటం

- పూర్తిస్థాయి పనిదినాలు కల్పించాలి
- చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలు
- చర్యలు తీసుకోవాలి
- సిఐటియు, జీడి కార్మిక సంఘ నాయకుల డిమాండ్
- కలెక్టరేట్ వద్ద జీడి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

రాష్ట్ర ప్రభుత్వం మందస జీడి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు, జీడి కార్మిక సంఘ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జీడి కార్మికులకు పూర్తిస్థాయి పనిదినాలు కల్పించాలని, కాల్చిన పిక్కలు అక్రమ తరలింపు ఆపాలని కోరుతూ ఆర్‌అండ్‌బి బంగ్లా నుంచి కలెక్టరేట్ వరకు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందస జీడి యాజమాన్యాలు కాల్చిన పిక్కలను పరిశ్రమలో పనిచేసిన కార్మికులకు ఇవ్వకుండా, అక్రమంగా వేరే ప్రాంతాలకు తరలిస్తుంటే ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. 26 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకి పని ఇవ్వకుండా చట్ట వ్యతిరేకంగా లైసెన్సులు లేకుండా ఇతర ప్రాంతాలకు తరలించి అక్రమ పద్ధతిలో యాజమాన్యాలు వ్యవహరించడం చట్ట వ్యతిరేకమైన చర్య అని విమర్శించారు. జీడి కార్మికులు అతి తక్కువ వేతనాలతో దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని... కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ, ఎనిమిది గంటల పని దినం, అదనపు పనికి అదనపు వేతనం ఇతర కార్మిక చట్టాలను యాజమాన్యాలు అమలు చేయడం లేదన్నారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి ప్రభుత్వం అండతో కార్మికులను తీవ్రంగా దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. చట్టాలను ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై ప్రభుత్వ యంత్రాంగం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. లైసెన్స్ లేకుండా కాల్చిన పిక్కలను వేరే చోటికి ఏ విధంగా తరలిస్తారని ప్రశ్నించారు. పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు పూర్తిస్థాయి పని కల్పించాలని పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, జీడి కార్మికులకు గ్లౌజులు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీడి కార్మికుల పోరాటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, రైస్‌మిల్లు కార్మిక సంఘం నాయకులు కె.కేశవరావు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, జీడి కార్మిక సంఘం నాయకులు అల్లు హేమలత, సిహెచ్.చంద్రమ్మ, సిహెచ్.జానకమ్మ, కె శేశమ్మ, పి.సావిత్రి, జి.బాలమ్మ, కె.కుమారి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీగా కలెక్టరేట్ వస్తున్న జీడి కార్మికులు, సంఘ నాయకులు

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT SRIKAKULAM I.P.No.15/2025

Between:
Varada Rajendra Naidu, S/o.Late Surapu Naidu, aged about 39 years, permanent resident of Door No. 16-11-46/2, VB Garden, Ward No.36, Fazulbeg peta lane, Near Government School, Seepanaidupeta, Srikakulam mandal and district, AP-532001, Cell: 9959057399, no email id ....PETITIONER
And:
1. **Bongu Chandrasekhar,** S/o.Late Neelam naidu, aged about 56 years, R/o.Door No.7-62, L.L.Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number:9676912202, no email id.
2. **Vayyapu ChinnaBojjannaidu,** S/o.Simhachalam naidu, aged about 40 years, Door No.7-63, L.L.Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number: 8978343194, no email id.
3. **Sasapu Sanyasamma,** W/o.Visweshwara Rao, aged about 40 years, R/o. Door No.7-64, L.L.Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number and email not available.
4. **Mandadi Ramakrishna,** S/o.Late Appala naidu, aged about 45 years, R/o. Door No.7-65, L.L.Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number:6302668382, no email id.
5. **Mandadi Nageshwara Rao,** S/o. Late Venkata naidu, aged about 50 years, R/o. Door No.7-66, L.L.Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number:8985888986, no email id.
6. **Talada Chandra Rao,** S/o.Bangarusetty, aged about 45 years, R/o. Door No.7-67, L.L.Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number and email id not available.
7. **Macharla Anil Kumar,** S/o.Late Prakasha Rao, aged about 40 years, R/o. Door No.6-18, Vikrampuram village, Veeraghattam mandal, Parvathipuram Manyam district, mobile number: 9652769991, no email id.
8. **Lenka Appalanaidu,** S/o.Late Raminaidu, aged about 40 years, R/o. Door No.5-29, Basuru village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number:9505723266, no email id.
9. **Bhasuru Rajesh Khanna,** S/o. Sundara Rao, aged about 50 years, be R/o. Door No.6-10, Vikrampuram village, Palakonda mandal, shh Parvathipuram Manyam district, mobile number: 9182670950, no 198 email id.
10. **Rejeti Sekhar,** S/o.Late Venkataramana, aged about 28 tuous beps years, R/o. Door No.7-11, L.L.Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number: 7989161017, no email id.
11. **Pinninti Venkataramana,** S/o.Ramana, aged about 50 years, R/o.Door No.55-12, Sainagar colony, Veeraghattam village and mandal, Parvathipuram Manyam district, mobile No.9493765673, no email id.
12. **Jaddu Sravathi,** W/o.Mohanarao, aged about 30 years, R/o. Door No.17-6, Pedda kapuveedhi, Palakonda village, nagar abopanchayat and mandal, Parvathipuram Manyam district, mobile number: 6309613408, no email id.
13. **Viyyapu Viswanadham,** S/o.Simhachalam naidu, aged about 48 years, R/o. Door No.7-14, L.L.Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number:6305563994, no email id.
14. **Varada Viswanadham,** S/o.Late Veerannaidu, aged about 50 years, R/o. Door No.7-15, L.L.Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number:9701041877, no email id.
15. **Rajeti Manoj Kumar,** S/o.Appadu, aged about 32 years, R/o. Door No.7-16, L.L.Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number not avail able, no email id.
16. **Pedapenki Bhanu Prasad,** S/o.Late Simhachalam, aged about 48 years, R/o. Door No.55-5, Thotapalli village, Gurugubelli mandal, Parvathipuram Manyam district, mobile number: 7798734091, no email id.
17. **Sunkari Chudamani,** W/o.Venu, aged about 38 years, R/o. Door No.5-3, Teachers' colony, Palakonda village and mandal, Parvathipuram Manyam district, mobile number not available, no email id.
18. **Gorle Nagabhushana Rao,** S/o. Late Rami naidu, aged about 48 years, R/o. Door No.6-3, Vanduva village, Veeraghattam mandal, Parvathipuram Manyam district, mobile number: 9505643879, no email id.
19. **Baratam Narasinga Rao,** S/o.Late Rao, aged about 60 years, R/o. Door No.7-9, Balaga, Srikakulam town and district, mobile number: 7386634766, no email id.
20. **Ponduru Venkata Ramana,** S/o.Late Ramana, aged about 52 years, R/o. Door No.4-3, Kesavaraopeta village, Etcherla mandal, Srikakulam district, mobile num ber: 9247382199, no email id.
21. **Dhannana Madhan MohanaRao,** S/o.Rao, aged about 40 years, Chittarapuram village, Santhakaviti mandal, Parvathipuram Manyam district, mobile number: 8883101999, no email id.
22. **Vavilipalli VenkataAppalanaidu,** S/o.Naidu, aged about 53 years, employee in SETSRI, R/o.Door No.55-3, Opposite to Vandana Seshagiri Rao old hospital, Nakka street, Srikakulam town and district, mobile number: 7396219578, no email id.
23. **Kottakota SrinivasaRao,** S/o. Srinu, aged about 48 years, R/o.Door no.44-3, Logidi veedhi, Palakonda village and mandal, Parvathipuram Manyam district, mobile number: 9440549350, no email id.
24. **Varada Sumanth,** S/o. Late Surapunaidu, aged about 32 years, R/o. Door No.5-2, L.L. Puram village, Palakonda mandal, Parvathipuram Manyam district, mobile number: 9986356511, no email id

..........RESPONDENTS

జనరల్ నోటీసు

పై నెంబరు గల పిటిషన్ లో పేటిషనర్ తనను ఇన్ సాల్వెంట్ పర్సన్ గా డిక్లేర్ చెయ్యమని దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ లో ఎవరికైన ఎట్టి అభ్యంతరములున్నచో **తే॥ 19-09-2025 ఉ॥ 10:30 ని॥లకు** పైన తెలిపిన కోర్టు యందు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలియజేయవలెను. లేనియడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

సం/- డి.టి. మణి చందన్
బిఎ.ఎల్.ఎల్.బి., ఎల్. ఎల్.ఎమ్
అడ్వకేట్, ఫరీదుపేట గ్రామం,
ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా
సెల్ : 8919146438

బంగారం కోసమే వ్యాపారి హత్య

- ఇద్దరు నిందితుల అరెస్టు
- 1.33 కేజీల బంగారం రికవరీ
- డిఎస్‌పి డి.లక్ష్మణరావు

ప్రజాశక్తి - నరసన్నపేట

నరసన్నపేటకు చెందిన బంగారం వ్యాపారి పొట్నూరు పార్వతీశం గుప్తా (45)ను బంగారం కోసమే ముందస్తు ప్రణాళికతో హత్య చేశారని టెక్కలి డిఎస్‌పి డి.లక్ష్మణరావు తెలిపారు. రాజీవ్ నగర్‌కు చెందిన పార్వతీశం గుప్తా కారు డ్రైవర్ జువ్వాది సంతోష్, ఆయన స్నేహితుడు మోళ్లి అప్పలరాజును అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుల నుచి 1.33 కేజీల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం వెల్లడించారు. పార్వతీశం గుప్తా బంగారం కమీషన్ వ్యాపారం చేస్తుంటారు. ఇందులో భాగంగా దూరప్రాంతాలకు తన సొంత కారులో డ్రైవర్ సంతోష్‌తో కలిసి వెళుతుంటారు. గత నెల 26న విశాఖపట్నంలో 1.33 కేజీల బంగారం కొని తిరిగి వస్తున్న విషయం సంతోష్ తన స్నేహితుడైన శ్రీకాకుళం నగరం పెద్దపాడులోని ఆదిత్య కారు వరల్డ్ యజమాని అప్పలరాజుకు విషయం చెప్పాడు. వారు ముందుగా వేసుకున్న పథకం ప్రకారం గుప్తాను కారు వరల్డ్‌కు తీసుకెళ్లి మెడకు తాడు బిగించి హత్య చేశారు. బంగారాన్ని ఇద్దరూ పంచుకొని మృతదేహాన్ని కారులో పాత్రునివలస వద్ద రామిగెడ్డలో పడేశారు. పార్వతీశం గుప్తా సోదరుడు మన్మథరావు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు తంగివానిపేట వద్ద పెద్దగెడ్డలో మృతదేహాన్ని కనుగొన్నారు. దర్యాప్తులో నిందితులు ఇద్దరినీ అరెస్టు చేసి, వారి నుంచి 1.33 కేజీల బంగారం, రెండు కారులు, హత్యకు ఉపయోగించిన తాడును స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి తెలిపారు. తక్కువ సమయంలో డిఎస్‌పి లక్ష్మణరావు పర్యవేక్షణలో కేసును ఛేదించిన నరసన్నపేట సిఐ ఎం.శ్రీనివాసరావు, ఎస్‌ఐలు సిహెచ్.దుర్గాప్రసాద్, జి.రంజిత్, బి.అశోక్ కుమార్, బి.అనిల్ కుమార్ సిబ్బందిని ఎస్‌పి మహేశ్వర రెడ్డి అభినందించారు. సమావేశంలో సిఐ ఎం.శ్రీనివాసరావు, జలుమూరు, సారవకోట ఎస్‌ఐలు అశోక్‌బాబు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.



కేసు వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి లక్ష్మణరావు

త్వరితగతిన పనులు పూర్తి

ప్రభుత్వ విప్ బెందాళం అశోక్

ప్రజాశక్తి - కవిటి

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్ కనెక్షన్ల సమస్యలను పరిష్కరించే దిశగా సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ ద్వారా రైతులు కనెక్షన్ల కోసం కోరిన విషయాన్ని ప్రస్తావిస్తూ, వీలైనంత తొందరగా అంచనా వేసి రైతులకు కనెక్షన్లు అందించాలన్నారు. విద్యుత్ సరఫరాలో కలుగుతున్న అంతరాయాన్ని నివారించి, నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా రోడ్లు, డ్రైనేజీ పనులపై సమీక్షించారు. నియోజకవర్గ అభివృద్ధి వేగవంతం కావాలంటే రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పనులు సమయానికి పూర్తి కావాలని సూచించారు. పంచాయతీరాజ్ విభాగంలో మంజూరైన రహదారుల నిర్మాణం ఎంతవరకు వచ్చింది, మిగతా పనులు ఎప్పట్లోగా పూర్తి చేస్తారనే అశాలపై ఆరా తీశారు. పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడే అభివద్ధి పనుల్లో ఎలాంటి లోటు ఉండకూడదని, ప్రతి దశలో పర్యవేక్షణతో ముందుకు సాగాలని సూచించారు. సమావేశంలో ఎపిడి శ్రీనివాస రెడ్డి, పిఆర్ ఇఇ సూర్యప్రకాష్, ఎలక్ట్రికల్ ఇఇ యజ్ఞశ్వరరావు, నాలుగు మండలాలు ఎంపిడిఒలు, ఎపిఒలు, జెఇలు, ఎఇలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విప్ అశోక్

ప్రతిరోజూ డయల్ యువర్ కలెక్టర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ప్రతిరోజూ ఉదయం తొమ్మిది నుంచి పది గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎరువులు, సంబంధిత విషయాలపై ఈ కార్యక్రమం ద్వారా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. 08942 222565, 08942 222648 నంబర్లకు ఫోన్ చేయొచ్చని తెలిపారు.

పులి...?, గండుపిల్లి?

- పైడిభీమవరంలో సంచారం
- సోషల్ మీడియాలో వైరల్‌తో కలకలం

ప్రజాశక్తి - రణస్థలం

మండలంలోని పైడిభీమవరం పారిశ్రామికవాడలో గల డాక్టర్ రెడీస్ పరిశ్రమ ప్రహరీ వద్ద చిరుతపుల్లి సంచరించిందని సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అయింది. ఈ వీడియోను రెడ్డీస్ పరిశ్రమలోని సెక్యూరిటీ గార్డు సోమవారం మధ్యాహ్నం తన సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి మంగళవారం సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు చెప్తున్నారు. ఈ వీడియోని అటవీశాఖ అధికారులకు పంపించారు. ఆ శాఖ అధికారులు చిరుతపులా, గండుపిల్లి, చెట్టుపిల్లి ఇంకేదైనా జంతువా అనే కోణంలో పరిశీలన చేస్తున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సెజ్‌లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు, పైడిభీమవరం పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

భయాందోళనలు చెందొద్దు

దీనిపై ఫారెస్ట్ సెక్షన్ అధికారి టి.శ్రీనివాసరావు వివరణ కోరగా, సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు వస్తుంటాయని, దీనిపై పూర్తిస్థాయిలో పరిశీలించాల్సి ఉందన్నారు. చిరుతపులి సంచరిస్తే ఆ ప్రాంతంలో పశువులు, మేకలు ఇతర జంతువులపై దాడి చేస్తుందని, ఇక్కడ అలాంటిది లేకపోవడంతో భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. గండుపిల్లి, చెట్టు పిల్లులు రాత్రి సమయాల్లోనే సంచరిస్తుంటాయని, అవి కూడా చిరుతపులి మాదిరిగానే కనిపిస్తాయన్నారు.

సహకార రంగం బలోపేతమే లక్ష్యం

ప్రజాశక్తి - పొందూరు

సహకార సంస్థలు, షేర్ హోల్డర్స్, లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించడం ద్వారా సహకార రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పియుసి చైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండలంలోని లోలుగు కాలనీ సమీపంలో రూ.40 లక్షల నాబార్డు నిధులతో నిర్మించిన పొందూరు పిఎసిఎస్‌కు చెందిన బహుళప్రయోజన సౌకర్య గోదామును మంగళవారం ప్రారంభించారు. మలకాం (జాడపేట)లో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని సర్పంచ్ జాడ శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సహకార రంగాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. పిఎసిఎస్‌ల ద్వారా రైతులకు వ్యవసాయ, దీర్ఘకాలిక రుణాలతో పాటు పలు ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో పొందూరుతో పాటు పాటు ప్రాంతాల్లో రైతులకు సౌకర్యంగా ఉండేలా గోదాముల నిర్మానానికి ప్రతిపాదనలు చేయాలని జిల్లా సహకార ఆడిట్ అధికారి చంటిబాబు, డిసిసిబి జిఎం ఎస్.జగదీష్, పొందూరు పిఎసిఎస్ చైర్మన్ వండాన మురళికి సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేష్, ఎంపిడిఒ సింహాచలం, పిఎసిఎస్ సిఇఒ వై.పాపినాయుడు, డిసిసిబి మేనేజర్ సౌజన్య, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కూన సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు సిహెచ్.రామ్మోహన్, ఎఎంసి మాజీ చైర్మన్ అన్నెపు రాము, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర భాస్కర్, నియోజకవర్గ బిసి సెల్ అద్యక్షులు చింతాడ వాసు, గాడు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM VI ADDL. DISTRICT JUDGE, KAKINADA M.V.O.P. No.9 / 2024

Between:
Palla Bala & others ...Petitioners
and
Venna Venkata Durga Prasad & others
To: Respondent: ...Respondents
R2: Sripada Srinivasa Rao,
S/o. (Late) Venkateswarlu, Thota Veedhi, Gujarathipeta, Srikakulam - 532 001
(Owner of Bus bearing No.**AP39 TH 2356**)

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా మరియు పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **15-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

SUDINA SRINIVAS
Advocate, Kothuru Junction, Penumarthy Road, ADB Road Kakinada, Cell: 9347035088

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT SRIKAKULAM S.O.P 3/2025

Between:-
1. **Savara Kumar,** S/o.Late Balimma, aged about 27 years, R/o. Door No.7-95, ST street, Eguva mullela guuda village, Irapadu post, Kotturu mandal, Srikakulam district, Aadhaar No.871363022787, mobile no: 8332986905, no email id.
2. **Savara Sujatha,** W/o.Rajayya, D/o. Late Balimma, aged about 26 years, R/o.Door No.7-110, main street, Eguva mullela guuda village, Irapadu post, Kotturu mandal, Srikakulam district, Aadhaar No.871600008928, mobile no: 8688677147, no email id .....Petitioners

And:-
NIL ......Respondent

పై నెంబరు గల పిటిషన్ లో పిటిషనర్స్ సక్షషన్ సర్టిఫికెట్ కొరకు, పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున సదరు పీటీషన్‌లో ఎవరికైన ఎట్టి అభ్యంతరములున్నచో **తే॥ 19-09-2025 ఉ॥ 10:30 ని॥ లకు** పైన తెలిపిన కోర్టు యందు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలియజేయవలెను. లేనియడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

సం/- డి.టి. మణి చందన్
బిఎ.ఎల్.ఎల్.బి., ఎల్. ఎల్.ఎమ్
అడ్వకేట్, ఫరీదుపేట గ్రామం,
ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా
సెల్ : 8919146438


పోస్టర్లు పంపిణీ చేస్తున్న అమ్మన్నాయుడు

రేపు 'చలో కలెక్టరేట్'

ప్రజాశక్తి- రణస్థలం

ఉచిత బస్సు పథకం వల్ల ఉపాధి నష్టపోతున్న ఆటో, మ్యాక్సీ, క్యాబ్, డ్రైవర్లకు ప్రభుత్వం ఏడాదికి రూ.30 వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 11న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నామని, దీనిని విజయవంతం చేయాలని అన్నా ఈ మేరకు మంగళవారం పోస్టర్లను పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పిఎఫ్, ఇఎస్ఐలతో కూడిన సంక్షేమ చట్టం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అప్పలనాయుడు, ఎస్.సూర్యనారాయణ, ఎన్.రాము, జి.ప్రశాంత్ పాల్గొన్నారు.

శ్రీకాకుళం సిటీ: ఆటో, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవాలని కోరుతూ ఈ నెల 11న చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆర్.ప్రకాశరావు పిలుపునిచ్చారు. నగరంలో ఆటో కార్మికులతో కలిసి పోస్టర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు బి.కాంతారావు, కిల్లి శ్రీను, కె.శ్రీను, ఎస్.రమేష్, పి.రమణారావు, వై.శ్రీనివాసరావు, ఎస్.రవికుమార్, బి.సత్యనారాయణ, బి.రాజశేఖర్ పాల్గొన్నారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్ద గెడ్డ

పోటెత్తిన పెద్ద గెడ్డ

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని అదపాక-బుడుమూరు గ్రామాలు పెద్ద గెడ్డ మంగళవారం ఉదయానికి ఒక్కసారిగా పోటెత్తింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చీపురుపల్లి, బాతువా తదితర ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షం పడటంతో ఉదయం 8 గంటలు ప్రాంతంలో గెడ్డ పోటెత్తి ప్రమాదకరంగా పొంగిపొర్లింది. విషయం తెలుసుకున్న తహశీల్దార్ గురుగుబిల్లి శ్రీనివాసరావు, ఎంపిడిఒ పి.వెంకటరాజు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను అప్రమత్తం చేశారు. గెడ్డలో ఎవరూ దిగకుండా ఉండేలా చర్యలు తీసుకున్నారు. వరద నీరు తగ్గే వరకూ ఎవరూ దిగరాదని సూచించారు.

'రణభేరి జాతా' పోస్టర్ ఆవిష్కరణ


నందిగాం : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

నందిగాం : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యాన విద్యారంగా ఆర్థిక సమస్యలపై నిర్వహించనున్న రణభేరి జాత పోస్టర్‌ను యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కిషోర్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 19 వరకు విద్య, ఆర్థికపరమైన సమస్యలపై జాతాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కె.బాలయ్య, జిల్లా కార్యదర్శులు బి.శంకరరావు, కె.రమేష్, అధ్యక్షులు కుమారస్వామి, సభ్యులు సురేష్, అప్పలస్వామి పాల్గొన్నారు.

నరసన్నపేట : ఈ నెల 15 నుంచి నిర్వహించనున్న రణభేరి జాతా పోస్టర్‌ను తామరపల్లి పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామ్మూర్తి మంగళవారం ఆవిష్కరించారు. ఆర్థిక, విద్యా రంగ సమస్యలపై రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో దళాలుగా పర్యటించి ఉపాధ్యాయులను ఉద్యమానికి సిద్ధం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కోరాడ వైకుంఠరావు, టి.సుధీర్, పి.కృష్ణారావు, యు.రామారావు, దమయంతి, ఎన్.అప్పలనాయుడు, పాఠశాల హెచ్ఎం అసిరినాయుడు, హెచ్.వాసు, టి.మల్లేశ్వరి, ఎ.రోజా, పి.శోభారాణి పాల్గొన్నారు.

కంచిలి : కంచిలి సిఐటియు కార్యాలయం వద్ద రణభేరి జాతా పోస్టర్‌ను యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, అధ్యక్షులు మురళి నాయక్, కోశాధికారి లక్ష్మణరావు, శమల్ల వెంకటరావు, త్రినాథ్ సాహు, జె.భగవతిరావు, పాలిన చిరంజీవులు, మోహనరావు, దివాకర్ పాల్గొన్నారు.

అంబులెన్స్‌లు ప్రాణదాతలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ


శ్రీకాకుళం సిటీ : ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

108 అంబులెన్స్‌లు ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 108 అంబులెన్స్‌ను ఎన్‌టిఆర్ మున్సిపల్ మైదానంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గానికి కేటాయించిన ఈ అంబులెన్సు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ కొత్త అంబులెన్స్ వేగవంతమైన, నాణ్యమైన సేవలను అందించి ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, అత్యవస అనారోగ్య సమస్యలు, గర్భిణులు అత్యవసర సమయాల్లో సేవలు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో 108 జిల్లా సమన్వయకర్త డాక్టర్ ప్రకాశరావు, 108 రీజనల్ మేనేజర్ జి.బాలరాజు, జిల్లా మేనేజర్ నవీన్‌కుమార్, ఫ్లీట్ మేనేజర్ బి.రామకృష్ణ పాల్గొన్నారు.

పలాస : 108ను ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, డొక్కరి శంకర్, బడ్డ నాగరాజు, సాసుమాన చంద్రమౌళి, పైల చక్రధర్, 108 అధికారులు బాలరాజు, నవీన్, చిన్నబాబు, రంగా ప్రసాద్, సత్యం పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న డివిఇఒ సురేష్‌కుమార్

డివిఇఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి- నరసన్నపేట

నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి రేగ సురేష్ కుమార్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అధ్యాపకుల టీచింగ్ డైరీ, టీచింగ్ నోట్స్ ఇతర రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సెంట్రల్ మార్క్స్ రిజిస్టర్, సెంట్రల్ అటెండెన్స్ రిజిస్టర్, విద్యార్థుల, అధ్యాపకుల హాజరు పట్టి పరిశీలించారు. కళాశాల వర్క్ అడ్జస్ట్మెంట్ రికార్డును పరిశీలించారు. పోటీ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం వేలాది రూపాయలు ఖర్చుతో కూడుకున్న ఎంసెట్, నీట్ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేస్తోందని, విద్యార్థులు పూర్తిస్థాయిలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాలలో అమలవుతోన్న మధ్యాహ్న భోజన పథకం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈయన వెంట ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (ఆర్ఐఒ) పి.దుర్గారావు, కళాశాల ప్రిన్సిపాల్ పవన్ మరపట్ల, ఇతర అధ్యాపకులు ఉన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని కుంటిభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన మంగళవారం బాలురుతో వాలీబాల్, ఖోఖో, టెన్నీకాయిట్, కబడ్డీ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. అలాగే బుధవారం 14 ఉన్నత పాఠశాలల నుంచి బాలికలు పాల్గొనున్నారు. ఒక్కొక్క పాఠశాల నుంచి 20 మంది పోటీల్లో పాల్గొంటారు. ఎంపికైన వారిని జిల్లా స్థాయిలో పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు ఆగతముడి అరుణకుమార్, ఎంఇఒలు గోవిందరావు, ఎన్.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు బి.వి.రమణారావు, ఎ.గోవిందరావు, డిఎల్ నరసింహం, ఎస్ఎంసి చైర్మన్ ప్రభాకర్ పట్నాయక్, వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కరరావు, కె.రాజారావు పాల్గొన్నారు.


కొత్తూరు : ప్రారంభిస్తున్న అరుణ్‌కుమార్


వజ్రపుకొత్తూరు : కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

వజ్రపుకొత్తూరు : నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ రసవత్తరంగా జరిగాయి. ఫెడరేషన్ ఆధ్వర్యాన మండల స్థాయి అండర్-14, అండర్- 17 విభాగాల్లో కబడ్డీ, బ్యాడ్మింటన్, యోగా ఎంపికలు నిర్వహించారు. మండలంలోని 20 ప్రభుత్వ, ప్రైవేట్ హైస్కూళ్ల నుంచి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 68 మంది డివిజనల్ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరు ఈ నెల 15 నుంచి 17 వరకూ పలాస మండలంలోని బొడ్డపాడు హైస్కూల్‌లో నిర్వహించనున్న పోటీల్లో పాల్గొనున్నారు. కార్యక్రమంలో ఎంఇఒ బి.వెంకటరమణ, ప్రధానోపాధ్యాయులు టి.హేమారావు, ఎస్ఎంసి చైర్మన్ బి.లక్ష్మీపతి, జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ అధ్యక్షులు పి.తవిటయ్య, రాష్ట్ర అథ్లెటిక్ టెక్నికల్ కమిటీ కన్వీనర్ కె.హరిబాబు పాల్గొన్నారు.

అండర్ పాసేజ్‌ల నిర్మాణాలకు టెండరు ఖరారు


శ్రీనివాస్ రాంచి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ పరిధిలో రూ.2.60 కోట్లతో ఇచ్ఛాపురం-సుర్ల, రూ.3.19 కోట్లతో ఇచ్ఛాపురం-జాడుపుడి రైల్వే రోడ్ అండర్ బ్రిడ్జిల టెండర్లు విశాఖపట్నానికి చెందిన వి.శ్రీనివాస్ కాంట్రాక్టర్ దక్కించుకున్నారని జెడ్ఆర్‌యుసిసి శ్రీనివాస్ రాచిలో ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో ప్రారంభిస్తారని అన్నారు. ట్రాఫిక్ సమస్యతో సతమవుతున్న ప్రజలకు ఈ అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తితో కష్టాలు తీరుతుందని అన్నారు. ఈ రైల్వే రోడ్డు అండర్ బ్రిడ్జిలు మంజూరుకు కృషి చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.


ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

పాఠశాల అభివృద్ధికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- కంచిలి

మండల పరిధిలోని పురుషోత్తపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి కంచిలికి చెందిన శనాపతి రిషి, సాహుకారి అనిల్ రూ.3 వేలు ఆర్థికసాయం మంగళవారం అందజేశారు. పాఠశాల హెచ్ఎం శారద, ఉపాధ్యాయుడు నల్లాన రవిని కలిసి ఈ సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న 50 మంది విద్యార్థులకు ఒలింపియాడ్ పరీక్షల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఈ సహాయం అందించినట్లు తెలిపారు. దాతల సహకారం ఉంటే పాఠశాల మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని హెచ్ఎం శారద అన్నారు. కార్యక్రమంలో గార సురేష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సావుకారి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు లావేరు మండల సమావేశం

లావేరు : ఈ నెల 10న లావేరు మండల సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ పి.వెంకటరాజు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విధిగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పూర్తి సమాచారంతో మండలస్థాయి అధికారులు పాల్గొవాలని అన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ రవికుమార్

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

పోలాకి : గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్య విస్తరణాధికారి డాక్టర్ నల్లి రవికుమార్ అన్నారు. మండలంలోని గంగంపేటలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమం ఆవశ్యకతపై గర్భిణులకు మంగళవారం అవగాహన కల్పించారు. అలాగే ప్రతినెలా 9న నిర్వహించనున్న ప్రధానమంత్రి మాతృవంతన యోజన కార్యక్రమం ద్వారా గర్భిణులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అల్ట్రా సౌండ్ స్కాన్, టిఫ్ఫా స్కాన్ ఆవశ్యకత గురించి తెలియజేశారు. గర్భిణులకు ఉచితంగా లభించే జననీ సురక్ష యోజన, జనని శిశు సంరక్షతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శేఖర్‌బాబు, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మి, ఎఎన్ఎంలు, జిఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

12న రణస్థలం మండల సమావేశం

రణస్థలం: ఈ నెల 12న రణస్థలం మండల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పిన్నింటి రజని అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కో-ఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా నివేదికలతో హాజరు కావాలన్నారు.

ఎస్‌జిఎఫ్ మండలస్థాయి ఎంపిక

పలాస : పాఠశాల క్రీడల సమాఖ్య (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యాన అండర్-14, 17 విభాగాల్లో పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 10, 11 తేదీల్లో మండలస్థాయి ఎంపికలు నిర్వహిస్తామని ప్రధానోపాధ్యాయులు పి.రవికుమార్, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు పి.తవిటయ్య సంయుక్త ఒక ప్రకటనలో తెలిపారు. 10న కబడ్డీ, యోగా, బ్యాడ్మింటన్, 11న వాలీబాల్, ఖోఖో, చదరంగం అంశాల్లో మధ్యాహ్నం ఒంటి గంటకు ఈ ఎంపికలు ఉంటాయని వివరించారు.

సర్వైకల్ వ్యాక్సిన్‌తో రక్షణ

గైనిక్ వైద్య నిపుణులు దానేటి శ్రీధర్


విద్యార్థినులతో డాక్టర్ శ్రీధర్

శ్రీకాకుళం సిటీ: గర్భాశయ కేన్సర్ నుంచి సర్వైకల్ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుందని గైనిక్ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ అన్నారు. నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో విద్యార్థినులకు మూడో వ్యాక్సిన్‌ను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వైకల్ వాక్సిన్, సాధారణంగా హెచ్‌పివి (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వ్యాక్సిన్ అని పిలువబడుతుందన్నారు. ఇది గర్భాశయ కేన్సర్, ఇతర హెచ్‌పివి సంబంధిత కేన్సర్లు, జననేంద్రియ మొటిమల నుంచి రక్షిస్తుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ అధిక ప్రమాదకరమైన హెచ్‌పివి జాతులకు వ్యతిరేకంగా రోగనిరోధక వ్యవస్థను ప్రేరేపించడం ద్వారా పని చేస్తుందన్నారు. 9 నుంచి 12 ఏళ్ల వయసులో, లైంగిక కార్యకలాపాలు ప్రారంభించడానికి ముందు టీకాలు వేయడం అత్యంత ప్రభావవంతంగా ఉంటుందని తెలిపారు. హెచ్‌పివి వ్యాక్సిన్ శరీరానికి సురక్షితమైన మార్గాన్ని అందిస్తుందని, ఇది వైరస్‌లోని భాగాలను గుర్తించి, వాటికి వ్యతిరేకంగా ప్రతిరోధకాలను ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. గర్భాశయ కేన్సర్‌ను, నోరు, గొంతు, తల, మెడ వంటి ప్రాంతాల్లో సంబంధిత కేన్సర్ల నుంచి రక్షిస్తుందని చెప్పారు. జననేంద్రియ మొటిమల నుంచీ రక్షిస్తుందని వివరించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి- నందిగాం


నందిగాం : మాట్లాడుతున్న ఎంపిడిఒ కుమార్‌పట్నాయక్

మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎంపిడిఒ కుమార్ పట్నాయక్ తెలిపారు. మండలంలోని హర్షబడ పంచాయతీ సవరలింగుపురంలో సర్పంచ్ మలియా కృష్ణారావు అధ్యక్షతన మంగళవారం కర్మయోగిపై గ్రామ సభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి కావాల్సిన అవసరాలపై గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, కమ్యూనిటీ భవనాలు, స్కూల్, అంగన్వాడీ భవనాలు, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం వంటి సదుపయాలు కల్పించాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ డి.రాజారావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జలజాక్షి, గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.ప్రసాద రావు, కార్యదర్శి పి.విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: మండలంలోని పరుశురాంపురంలో ఆది కర్మయోగి గ్రామంగా ఎంపికైంది. దీంతో సర్పంచ్ తెంబూరు ప్రసాదరావు మంగళవారం గ్రామసభ నిర్వహించారు. వచ్చే ఏడాదిలో గ్రామ అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అధికారులు మాట్లాడుతూ ఈ ఎంపిక గ్రామాభివృద్ధికి గొప్ప అవకాశమన్నారు. ప్రభుత్వం అందించే సహాయంతో గ్రామాలు మోడల్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రజా భాగస్వామ్యం కీలకం అనే దృష్టితో గ్రామస్థులు తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి మాజీ సభ్యులు మోహన రావు, కార్యదర్శులు శివాజీ, పి.ప్రసాద్ పాల్గొన్నారు.

రామస్వామినాయుడుకు సత్కారం


సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (జిటిఎ) జిల్లా అధ్యక్షునిగా ఇటీవల పైడి రామస్వామి నాయుడు ఎన్నికయ్యారు. ఈ మేరకు స్థానిక ఉన్నత పాఠశాలలో మండల జిటిఎ మండల అధ్యక్షులు షేక్ షావలి అధ్యక్షతన రామస్వామి నాయుడుకు మంగళవారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. మండల విద్యాశాఖ అధికారి కె.ఎ.రాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం, సేవా సమస్యల పరిష్కారంలో రామస్వామి నాయుడు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఉపాధ్యాయుల ప్రాధాన్యత, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం అంశాలపై తన దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ రామస్వామి నాయుడు గతంలో ఉపాధ్యాయ సంఘంలో వివిధ పదవులు చేపట్టి చూపిన నిబద్ధతను గుర్తుచేశారు. ఎపిటిఎఫ్ నాయకులు పి.మోహనరావు మాట్లాడుతూ రామస్వామి నాయుడు ఎన్నిక ఉపాధ్యాయ ఉద్యమానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో జిటిఎ మండల ప్రధాన కార్యదర్శి బి.ఎ.శివరాజ్, ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు పైల రవికుమార్, జన విజ్ఞాన వేదిక పట్టణ నాయకులు కోట ఈశ్వరరావు, ఉపాధ్యాయులు జి.అప్పారావు, టి.సి.హెచ్.మనోహర్, ఎస్.అరుణ, జి.కుమారి, ఎం.ఉమాకుమారి, ఎస్.సులోచన రాణి, ఎం.వి.ఆర్.బట్లు, సిహెచ్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎరువుల వినియోగంపై అవగాహన


కవిటి : అవగాహన కల్పిస్తున్న జయదేవి

కవిటి: మితిమీరిన ఎరువుల వాడకం అనర్థమని, ఎరువుల వినియోగంపై రైతులు తప్పనిసరిగా అవగాహన కలిగివుండాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.జయదేవి రైతులకు సూచించారు. మండలంలోని కొజ్జిరియాలో ఎరువుల వినియోగంపై రైతులకు కల్పించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతూ ఎకరాకు మొదటి విడతలో 25 కేజీలు, రెండో విడతలో 25 కేజీలు యూరియా వాడుకోవాలని సూచించారు. మండలంలో ఇప్పటికే మొదటి రెండు విడతలకు సంబంధించి 138.76 మెట్రిక్ టన్నుల యూరియా, 20 మెట్రిక్ టన్నుల డిఎపి, 45 మెట్రిక్ టన్నుల ఎన్‌పికె సరఫరా చేసినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ భవానీ శంకర్, తహశీల్దార్ మురళీమోహన్, ఎంపిడిఒ త్రినాథ్, ఎఒ శ్రీదేవి, ఎఇఒ బెందాళం శ్రీకళ్యాణ్ పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: జిల్లాలో ఖరీఫ్ వరిసాగు చేస్తున్న రైతులకు యూరియా, ఎరువులు వినియోగంపై క్షేత్రస్థాయి అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పి.కిరణ్ కుమార్ తెలిపారు. మండలంలోని సింధువాడ గ్రామ సచివాలయాన్ని మంగళవారం సందర్శించారు. అనంతరం సచివాలయ ఉద్యోగులతో యూరియా కొరతపై సమీక్షించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బి.రామారావు, ఎపిఎం కె.గోవిందరావు, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బూర్జ : బూర్జలో యూరియా వినియోగంపై మండల ప్రత్యేకాధికారి డాక్టర్ నారాయణరావు, తహశీల్దార్ పద్మావతి, ఎఒ ఉషారాణి, ఎస్ఐ ప్రణాళికలు అవగాహన కల్పించారు.

13న విజయవాడలో రాష్ట్ర సదస్సు


మాట్లాడుతున్న జనార్థనరావు

ఆమదాలవలస: ఈ నెల 13న ఉదయం 10 గంటలకు విజయవాడలో పెన్షనర్ల రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని, పెన్షన్లు పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ పెన్షనర్స్, విశ్రాంత పర్సన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్థనరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయ ఆవరణలో సంఘ అధ్యక్షులు సురవరపు సిమ్మి నాయుడు అధ్యక్షతన మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్కరణల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ వ్యవస్థపై చేస్తున్న దాడులను తిప్పికొట్టాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. సంఘ గౌరవాధ్యక్షులు బొడ్డేపల్లి మోహనరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లు-25 ద్వారా వారి హక్కులను కాలరాయాలని చూస్తోందన్నారు. సంఘ కోశాధికారి హెచ్.వి. సత్యనారాయణ మాట్లాడుతూ 12వ పిఆర్‌సిను వెంటనే నియమించాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు దాస్యం లక్ష్మణరావు, బెండి సూర్యనారాయణ, పేడాడ భానోజీరావు, కాగితాపల్లి సంజీవరావు, బెండి నారాయణరావు, కర్నేన జనార్థనరావు, కరకవలస కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కన్నంనాయుడుకు అభినందనలు

బూర్జ : మండలంలోని చీడివలసకు చెందిన పిల్లా కన్నంనాయుడు నగరాల కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈయన నియామకంపై నీటి సంఘం అధ్యక్షులు కడగల కృష్ణ, తుడ్డలి సర్పంచ్ గణపతిరావు, బిసి సెల్ అధ్యక్షులు మామిడి దుర్గారావు మంగళవారం ఆయనను కలిసి అభినందించారు.


అభినందిస్తున్న నాయకులు

స్త్రీశక్తితో మహిళలకు గౌరవం

ఎమ్మెల్యే గొండు శంకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ


ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

స్త్రీశక్తి పథకం కింద ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించే మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు త్వరలో స్మార్ట్ కార్డులను అందజేయనున్నట్టు ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని స్త్రీశక్తి పథకం ప్రచారంలో భాగంగా సూర్యమహల్ కూడలి నుంచి ఏడురోడ్ల వరకు మహిళలతో కలసి మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలన్నింటి కంటే స్త్రీశకి' పథకం వల్ల ఎక్కువ మంది లబ్ధిపొందుతున్నారని అన్నారు. కార్యక్రమంలో స్వాతి శంకర్. సుశీల, మాదారపు వెంకటేష్ పాల్గొన్నారు.


ప్రతిభా విద్యార్థులకు ప్రోత్సాహం


బహుమతులతో విద్యార్థులు

ప్రజాశక్తి- టెక్కలి

మండలంలోని తలగాం ఎట్ నౌపడా ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఎఫ్ఎ వన్ పరీక్షల్లో ప్రతిభ కనబరచడంపై ప్రోత్సాహకర బహుమతులు మంగళవారం అందజేశారు. బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ సహకారంతో 50 మంది విద్యార్థులకు గోల్డెన్ స్టార్ బ్యాడ్జీలు, జామెట్రీ బాక్సులు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పేడాడ అమ్మనమ్మ, బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ డైరెక్టర్ బొడ్డేపల్లి విద్యావతి, అవార్డు డైరెక్టర్ పొందర అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ కార్నర్


నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

హత్య కేసులో ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని కొత్తవలసకు చెందిన అరసవెల్లి హరమ్మ హత్య కేసులో ఆరుగురిని అరెస్టు చేసినట్లు సిఐ పి.సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 3న గ్రామంలో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఇరు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగిందన్నారు. ఈ ఘర్షణలో హరమ్మ తీవ్రంగా గాయపడి, రిమ్స్‌లో చికిత్స పొందుతూ 4న మృతి చెందిందని తెలిపారు. అదే గ్రామానికి చెందిన దవళ లక్ష్మణరావు, మరో నలుగురు వ్యక్తులు, మైనర్‌పై హత్య కేసు నమోదు చేశామని తెలిపారు. అయితే కేసు నమోదైన విషయం తెలుసుకున్న నిందితులు పోలీసులకు దొరకకుండా పరారయ్యారు. ఎస్ఐ ఎస్.బాలరాజు ఆధ్వర్యాన పోలీసులు నిందితుల కదలికలపై సమాచారం సేకరించి మంగళవారం కొర్లకోట సమీపంలో వారిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. అనంతరం జూనియర్ జడ్జి ఎదుట ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మైనర్ నిందితుడిని జువెనైల్ కోర్టు ఎదుట హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐతో పాటు హెచ్‌సి కాంతారావు ఉన్నారు.

విద్యార్థి ఆత్మహత్యాయత్నం

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం పట్టణంలోని పిఎన్ కాలనీ సమీపంలో ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి మంళవారం నాగావళి నదిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఓం స్వరూపనే నాలుగో తరగతి విద్యార్థి డే అండ్ నైట్ సమీపంలో నాగావళి నది వంతెన పైనుంచి దూకేశాడు. చేపల వేట పనిలో ఉన్న జాలర్లు బాలుడిని బయటకు తీసి ప్రాణాలను కాపాడారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. విద్యార్థి దూకేందుకు మానసిక సమస్యగా భావిస్తున్నారు. విద్యార్థికి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ముగ్గురికి పదేళ్ల జైలుశిక్ష

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలోని పురుషోత్తంపురంలో 2022 నవంబరు 11న గంజాయి కేసులో ముగ్గురికి పదేళ్ళ జైలు శిక్ష జిల్లా కోర్టు జడ్జి మంగళవారం విధించారని సిఐ చిన్నంనాయుడు తెలిపారు. గణ శ్యామహ బెహరా, పైలా వాసు, రెయ్య త్రినాథలు అక్రమంగా గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారని అన్నారు. అప్పటి ఎస్ఐ గోవిందరావు కేసు నమోదు చేశారని అనానరు. పురుషోత్తంపురానికి చెందిన పైలా వాసు, రెయ్య త్రినాథ్, కెవిట్ సుమండికి చెందిన గణ శ్యామ్ బెహరాలు అని అన్నారు.

జూదరుల అరెస్టు

లావేరు : మండలంలోని బేజిపురంలో ఓ మిల్లులో పేకాట శిబిరంపై మంగళవారం దాడి చేశామని ఎస్ఐ జి.లక్ష్మణరావు తెలిపారు. కొద్ది రోజులుగా పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేశామన్నారు. ఈ దాడిలో ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.8,300 నగదు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. హెచ్‌సి జోగారావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


పరామర్శిస్తున్న చౌదరి బాబ్జీ

చౌదరి బాబ్జీ పరామర్శ

ప్రజాశక్తి- లావేరు

ఎచ్చెర్ల ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొరను టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు చౌదరి నారాయణమూర్తి బాబ్జి మంగళవారం పరామర్శించారు ఇటీవల తోటయ్యదొర చెయ్యి విరిగిపోవడంతో విషయం తెలుసుకున్న బాబ్జి పరామర్శించారు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నా రు. త్వరగా కోలుకుని పార్టీ అభివృద్ధికి పునరంకితం కావాలని ఆకాంక్షించారు బాబ్జితో పాటుగా టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి సురేష్, రామారావు, బుడతా వలస ఎంపిటిసి ముల్లు సాయికుమార్, చిన్న రొంపివలస సర్పంచ్ చిత్రికి విజయకుమార్, చిన్నయ్యపేట సర్పంచ్ కలిశెట్టి భాస్కరరావు, బుడుమూరు మాజీ సర్పంచ్ పెదనాయని శ్రీరాములునాయుడు, మాజీ సర్పంచ్ మాకన శంకరరావు, లంకలపల్లి శ్రీనివాసరావు, యినపకుర్తి రమణ పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరిస్తున్న దుర్గారావు

జనసేన బలోపేతానికి కృషి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

జనసేన పార్టీ గ్రామస్థాయి నుంచి బలోపేతానికి జనసైనికులు నిరంతరం కృషి చేయాలని పలాస నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ వి.దుర్గారావు అన్నారు. మండలంలోని కిడిసింగిలో జనసేన పార్టీ మంగళవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు అనేక పథకాలను అందిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కడమటి దుర్గారావు, నర్తు రాంబాబు, గోపాల్, సాయి ధనుంజయరావు, సూర్య, శ్రీను, భీమారావు, దున్న పెంటారావు, దున్న అనిల్, దున్న సంపత్ పాల్గొన్నారు.



పతకాలు అందుకుంటున్న ప్రియాంక

ప్రియాంకకు నాలుగు బంగారు పతకాలు

ప్రజాశక్తి- పలాస

వైద్యులు, సామాజిక వేత్త జీవితేశ్వరరావు కుమార్తె డాక్టర్ ప్రియాంకకు అండర్ గ్రాడ్యుయేషన్ (ఎంబిబిఎస్) సమయంలో ఆమె చదువుల్లో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ సయిద్ అబ్దుల్ నజీర్, హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ చేతుల మీదుగా నాలుగు ఎపి హెల్త్ యూనివర్శిటీ బంగారు పతకాలు అందుకున్నారు. చిన్నప్పటి నుంచి చదువులో ప్రియాంక ముందుండేవారు. అమెరికాలో పీజీ కోర్సులో చేరుతుందని జీవితేశ్వరరావు తెలిపారు.

యూరియా కూపన్ల పంపిణీ

ప్రజాశక్తి- బూర్జ

యూరియాకు సంబంధించి కూపన్లను ముందస్తుగా పంపిణీ చేస్తున్నామని ఎఒ డి.ఉషారాణి తెలిపారు. మండలంలోని పాలవలస, ఎ.పి.పేట, బూర్జ రైతు సేవా కేంద్రాల వద్ద రైతులకు మంగళవారం యూరియా కూపన్లు పంపిణీ చేశారు. బుధవారం కూడా కూపన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. బూర్జకు 555, గుత్తావలికి 222, పాలవలసకు 550 యూరియా బస్తాలు వస్తాయని తెలిపారు. ముందుగా కూపన్లు తీసుకున్న రైతులకు యూరియా అందజేస్తామన్నారు. నాలుగు ఎకరాల లోపు ఒకటి, నాలుగు ఎకరాలు దాటిన రైతుకు రెండు యూరియా బస్తాలు చొప్పున అందజేస్తామన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి అవకతవకలకు తావు లేదని స్పష్టం చేశారు.


కూపన్లు పంపిణీ చేస్తున్న ఎఒ ఉషారాణి

కర్షకుల అభ్యున్నతికి 'సురవరం' కృషి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

నమ్మిన కమ్యూనిజం సిద్ధాంతానికి కట్టుబడి జీవితాంతం పనిచేసిన వ్యక్తి మాజీ పార్లమెంట్ సభ్యులు, సిపిఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అధ్యక్షతన సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభను మంగళవారం నిర్వహించారు. ముందుగా సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, సిపిఎం


చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న సిపిఐ నాయకులు

జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోనారి మోహనరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండ వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి- కంచిలి

కంచిలి ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం సిహెచ్ జగన్నాథం ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల ఒలింపియాడ్ క్రీడల్లో అత్యధిక ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎనిఇ లు ఎస్.శివరాం ప్రసాద్, చిట్టిబాబు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో నిర్వహించే ఇటువంటి పరీక్షల వల్ల


ధ్రువపత్రాలు అందజేస్తున్న హెచ్ఎం జగన్నాథం

విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. ఇందుకు కృషి చేస్తున్న నల్లాన రవికి అభినందనలు తెలియజేశారు. గోల్డ్ మెడల్ సాధించిన చల్ల సాత్విక్, ఎస్.యశ్విత, రజత పతకాలు సాధించిన చందన రోహిణి, నల్లన వినీషాలకు పతకాలతో పాటు నగదు ప్రోత్సాహకాలను ముఖ్య అతిధుల చేతుల మీదుగా అందజేశారు.

క్రీడా పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి- కవిటి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన డివిజన్ స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు మండలంలోని రాజపురంలో ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఎంఇఒలు ధనంజయ మజ్జి, సనపల రామకృష్ణ తెలిపారు. ఈ నెల 11,12 తేదీల్లో నిర్వహించనున్న ఈ ఎంపికలు అండర్-14, అండర్-17 విభాగాల్లో చేపడుతున్నామని అన్నారు. వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్, చెస్, యోగ వంటి క్రీడాంశాలకు సంబంధించి నిర్వహించే ఈ ఎంపికల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు తమ ధ్రువీకరణ పత్రాలతో 11వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటలోగా రాజపురం ఆదర్శ పాఠశాల క్రీడావేదిక వద్దకు చేరుకోవాలని వారు సూచించారు. పూర్తి వివరాలకు 9652458892 సెల్ నంబరును సంప్రదించాలని తెలిపారు.


సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

బ్రహ్మాజీకి సన్మానం

రణస్థలం: రణస్థలం మండల కేంద్రానికి చెందిన వైసిపి యువ నాయకులు టేకు లక్ష్మణరావు (బ్రహ్మాజీ) ఎచ్చెర్ల నియోజకవర్గ చేతి వృత్తుల విభాగం అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్‌ని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీకి కిరణ్‌కుమార్ దుశ్శాలువ కప్పి సన్మానించారు. పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతిఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. బ్రహ్మాజీ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసినందుకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు.

జెసిఐ కార్యక్రమాలు ప్రారంభం

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం జెసిఐ వీక్ కార్యక్రమాలు మంగళవారం వైభవంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి జెసిఐ అధ్యక్షులు కాళ్ల జైదేవ్, జెసిఐ వీక్ చైర్మన్ డాక్టర్ వెచ్చా వాసవి, సెక్రటరీ టి.మోహన్ వెంకటేశ్ నాయకత్వం వహించారు. జోన్ అధికారులు షణ్ముఖ, స్వరూప్ కార్యక్రమం విజయవంతానికి కీలకపాత్ర పోషించారు. సభ్యులు రాము, శ్రీనివాస్ మట్ట, స్నిగ్ధ, శ్రావ్య, అనిత్, గౌరిజీ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైదేవ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు ఈ నెల 15 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో సామాజిక సేవ, శిక్షణా కార్యక్రమాలు, క్రీడలు, వ్యాపార వేదికలు, యువత ఆహ్వాన కార్యక్రమాలు వంటి వైవిధ్యభరితమైన అంశాలు ఉండనున్నాయని తెలిపారు.


వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

నరసన్నపేట : నియోజకవర్గంలోని ఉపాధి హామీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ మేరకు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బలగ ప్రవీణ్‌కుమార్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. 23 శాతం పిఆర్‌సి, జీతాల పెంపు తదితర మొత్తం 15 సమస్యలను వివరించారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో యుగంధర్, టిఎలు, సిఒ పాల్గొన్నారు.


పాల్గొన్న పాడి పరిశ్రమశాఖ ప్రతినిధులు

పాడి పరిశ్రమ ప్రగతికి చర్యలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

పాడి పరిశ్రమ ప్రగతికి కృషి చేస్తున్నట్లు పాడి పరిశ్రమశాఖ చైర్మెన్ నక్క తులసీదాస్ అన్నారు. శ్రీకాకుళం డిఎల్‌డి ఆఫీసులో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశుగణాభివృద్ధి శ్రీకాకుళంలో పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. పాలు, మాంసం ఉత్పత్తి పెంచి పాడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ప్రస్తుతం పాడి పరిశ్రమ ద్వారా చాలా మంది ఉపాధి పొందుతున్నారని, మాంసం ఉత్పత్తులపై సైతం చాలా మంది ఆధార పడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సత్యప్రకాష్ మాట్లాడుతూ గతంలో చర్చించి, తీర్మానించిన అంశాలను ఆమోదించిన వివిధ అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ గణపతి, డాక్టర్ నరసింహమూర్తి, డైరెక్టర్లు పరుశరాం పాల్గొన్నారు.

25 మంది రక్తదానం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ఈ నెల 15 (ఇంజినీర్స్ డే) సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల ఆధ్వర్యాన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 25 మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని చీఫ్ ఇంజినీర్ హౌసింగ్ విశ్రాంత ఎస్ఇ పల్లి శ్రీరాములు, హౌసింగ్, విశ్రాంత పిడి నక్క గణపతి ప్రారంభించారు. కలెక్టర్ సూచనలతో


రక్తదానం చేస్తున్న హౌసింగ్ ఉద్యోగులు

ఈ నెల 15లోగా 200 యూనిట్లు రక్తాన్ని సేకరిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, ప్రతినిధులు, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ధనుంజయరెడ్డి

డిజెలను నిషేధించాలి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ప్రస్తుతం ఊరేగింపులు, పెళ్లిళ్లల్లో నిర్వహిస్తున్న డిజెలను నిషేధించాలని కళా సేవతా సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి తిప్పన ధనుంజయరెడ్డి కోరారు. ఈ మేరకు మండలంలోని ఈదుపురంలో మహతి సాంస్కృతిక కళాసేవా సంస్థ ఆధ్వర్యాన మంగళవారం సమావేశం నిర్వహించారు. డిజె ద్వారా వస్తున్న భారీ శబ్దంతో పిల్లలు, వృద్ధులు, యువకులు గుండె పోటుతో మృతి చెందిన ఘటనలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం, పోలీసులు స్పందించి డిజెలను నిషేధించాలని కోరారు. తరుణంలో డిజెలు వద్దు... మన సంప్రదాయాలే ముందు అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంఓల అధ్యక్షులు రంగాల జానకిరామ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు నర్తు గంగయ్య, ప్రధార కార్యదర్శి చలపరాయి వినోద్‌కుమార్, కోశాధికారి కొప్పల హేమంత్, సలహాదారులు బోర రామారావు, గుజ్జు కూర్మారావు, ఆచారి, బాలరాజు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎన్‌సిడి, ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వెంకట్ తెలిపారు. మండలంలోని గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్ర అవార్డులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంతటా నిశితంగా పరిశీలించారు. పరిశుభ్రత, పరిసరాలు, పచ్చదనంపైన సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆరోగ్య కేంద్రం పరిశుభ్రత అందరి భాధ్యత అని, రోగులకూ అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో విసిట్


సిబ్బందికి సూచనలిస్తున్న వెంకట్

మేనేజర్ అప్పలనాయుడు, వైద్యాధికారి వినయ్‌కుమార్, వైద్య సిబ్బంది సన్యాసిరాజు, బి.తేజ్యం, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమణ

ఐఆర్ ప్రకటించాలి

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఎన్నికల ముందు ఉద్యోగులకు వేతన సవరణలు అన్ని హక్కులను సకాలంలో అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగులను పూర్తిగా విస్మరించడం కూటమి ప్రభుత్వానికి తగదని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ విమర్శించారు. మండలంలోని కొర్లకోట, చీమలవలస, వెదుళ్లవలస, కొత్తవలస, నిమ్మతొర్లవాడ, తొగరాం, దూసి పాఠశాలల్లో సమస్యల సేకరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న మాట్లాడుతూ 11వ పిఆర్‌సి గడువు ముగిసి మూడేళ్లు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రమేష్‌కుమార్ ఎస్.రామచంద్ర, ప్రధానోపాధ్యాయులు జి.ఉమారాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

ఎకరాకు 25 కేజీల యూరియా చాలు

ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం సిటీ: అవసరం మేరకు యూరియా స్టాక్ ఉందని, ప్రతిపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఏడు రోడ్ల కూడలిలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఎకరాకు మొదటి విడతగా 25 కేజీలు, రెండో విడతగా 25 కేజీలు, మూడో విడతగా 25 కేజీ మొత్తం 75 కేజీలు అందజేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఎకరాకు భూమి ఉన్న రైతుకు, కౌలు రైతుకు ఒక యురియా బస్తా అందజేస్తున్నామని తెలిపారు. 70 శాతం యూరియా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంటుందన్నారు. యూరియా లేనప్పుడు టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు.


మాట్లాడుతున్న భారతీసౌజన్య

పారిశుధ్య పనులు మెరుగ్గా ఉండాలి

కోటబొమ్మాళి: స్థానిక కొత్తమ్మతల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు ఈ నెల 23 నుంచి 25 వరకు నిర్వహించనున్నారని, ఆలయ ప్రాంగణంలో పారిశుధ్య కార్యక్రమాలు మెరుగ్గా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి భారతీసౌజన్య అన్నారు. ఆలయ పరిసరాలను మంగళవారం పరిశీలించారు. ఆలయ ఇఒతో మాట్లాడారు. జాతరకు సంబందించి తగిన సలహాలు సూచనలు అందించారు. ఈమె వెంట డిఎల్‌పిఒ ఐ.వి.రమణ, డిప్యూటీ ఎంపిడిఒ ఆనందరావు, కార్యదర్శి చింతాడ సన్యాసిరావు ఉన్నారు.


సన్మానిస్తున్న ఎంఇఒలు

బదిలీ ఉపాధ్యాయునికి సన్మానం

సంతబొమ్మాళి : సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ ఇటీవల బదిలీ అయ్యారు. ఈ మేరకు సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, ఎంఇఒలు జె.చిన్నవాడు, డి.అర్జునుడు ఉపాధ్యాయుని సేవలను కొనియాడారు. అనంతరం దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల తనిఖీ

టెక్కలి: స్థానిక ఆదిఆంధ్రా అంగన్వాడీ కేంద్రం-2, వీరరామకృష్ణాపురం అంగన్ న్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ పిఒ ఐ.విమల మంగళవారం తనిఖీ చేశారు. ప్రీస్కూల్ నిర్వహణ, పిల్లల


చిన్నారులతో మాట్లాడుతున్న విమల

క్రమశిక్షణ, కరెంటు స్టవ్‌లో వినియోగం, మెనూ ప్రకారం భోజనం అందివ్వడం వంటి వాటిని నిశ్చితంగా పరిశీలించి ఆహార పదార్థాల రుచి చూశారు. కార్యక్రమంలో సంధ్య, ఈశ్వరమ్మ, సరస్వతి, పాల్గొన్నారు.